ప్రజాశక్తి

గురువారం 4 మే 2023 | 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఎనిమిది రెసిడెన్షియల్
కోచింగ్ సెంటర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వరంగ కళాశాలల్లో ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షలు, మార్చి-2023లో తప్పిన విద్యార్థులకు నాలుగు బాలురు, నాలుగు బాలికలకు రెసిడెన్షియల్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉచిత భోజన, వసతి, నిష్ణాతులైన లెక్చరర్స్‌తో వినూత్న పద్ధతిలో బోధన జరుగుతుందన్నారు. ప్రతి సెంటర్‌ను నలుగురు అధికారులు పర్యవేక్షిస్తారని, బాలికల రెసిడెన్షియల్ సెంటర్‌కు కేర్ టేకర్, అధికారులు, అందరూ మహిళలే ఉంటారన్నారు. ఈ నెల 1 నుంచి 21 వరకు ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. లెక్చరర్స్ బోధన, మెంటార్లతో అనుమానాల నివత్తి, ప్రతి రోజు మూల్యాంకనం చేస్తారన్నారు. బాలుర కోసం వెలిగొండ ఎపిఆర్‌జెసి, అర్ధవీడు ఎపిఆర్‌జెసి, దర్శి ఎపిఆర్ జెసి, పెళ్ళూరు శ్రీ సరస్వతి కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. బాలికల కోసం చీమకుర్తి ఎపిఆర్‌ఇఎస్, సింగరాయకొండ ఎపిఆర్‌ఇఎస్, కంభం ఎపిఆర్‌ఇఎస్, మార్కాపురం రాయవరం ఎపిఆర్‌ఇఎస్ ఏర్పాటు చేశామన్నారు. తాను, జిల్లా అధికారులు స్వయంగా సందర్శించడం జరుగుతుందని, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారికి కేటాయించబడిన సెంటర్‌కు రావాలని కోరారు.

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు 3లో

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను
వంద శాతం సామర్థ్యంతో నడపాలి

- కార్మిక సంఘాల నేతల డిమాండ్
- రాస్తారోకోతో నిలిచిన వాహనాలు
- నేతలతో పోలీసుల వాగ్వివాదం
- బలవంతంగా పక్కకు లాగేసిన వైనం

ఒంగోలులో రాస్తారోకో చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 100 శాతం సామర్థ్యంతో నడపాలని పలువురు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ పోరాటానికి మద్దతుగా ఒంగోలులో కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో జయప్రదమైంది. ఒంగోలు ఆర్టీసి డిపో వద్ద ఉన్న సాగర్ లాడ్జి సెంటర్‌లో కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం రాస్తారోకో జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు. కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, రైతు సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, యువజన, విద్యార్థి, ఐద్వా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ దేశభక్తి పేరు చెప్పి కేంద్ర బిజెపి ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో, ఆదానీలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను 100 శాతం అప్పగించాలన్న కుట్రకు వ్యతిరేకంగా 810 రోజుల నుంచి ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలో కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో బిజెపి మినహా అన్ని రాజకీయ పార్టీలు రెండు సార్లు బంద్ నిర్వహించాయని, అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసినా ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. స్టీల్ ప్లాంట్ గతం వరకు లాభాల్లో నడిచిందని, గత సంవత్సరం 30 కోట్ల టర్నోవర్ సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం కుట్రతో విశాఖ స్టీల్ నష్టాల్లో ముంచిందని, 100 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో విశాఖ స్టీల్ నడపాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ స్టీల్ ప్లాంట్లను సొంత గనులున్నాయని, విశాఖ స్టీల్‌కు లేకే ఈదుస్థితి ఏర్పడిందన్నారు.

కంకణాల ఆంజనేయులును పక్కకు లాగేస్తున్న పోలీసులు

నేతలతో పోలీసుల వాగ్వివాదం

ఒంగోలు సాగర్ లాడ్జి సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న కేంద్ర కార్మిక సంఘాలు, 3లో

బాపట్లలో నిరసన తెలుపుతున్న నాయకులు

జిల్లా పాలనాపగ్గాలపైనే దృష్టి

- సిఎంకు స్పష్టంగా చెప్పిన మాజీ మంత్రి బాలినేని
- రెండ్రోజుల్లో అధినేత నుంచి స్పష్టత వచ్చే అవకాశం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కోఆర్డినేటర్ బాధ్యతలలో ఉండలేనని సిఎం జగన్‌కే స్పష్టం చేశారు. ఆయన బుజ్జగించినా ససేమిరా అన్నారు. ఆరోగ్య కారణాలు, నియోజకవర్గంలో ఎక్కువ సమయం కేటాయించాల్సి ఉన్నందున కోఆర్డినేటర్‌గా ఉండలేనన్నారు. సిఎం జగన్‌తో భేటీ అనంతరం హైదరాబాద్ వెళ్లిన ఆయన భవిష్యత్ వ్యూహాలపై తర్జనభర్జన సాగిస్తున్నారు. అయితే సిఎంతో భేటీలో కొన్ని అంశాలను బాలినేని ప్రతిపాదించారు. గతంలో మాదిరిగానే తనకు జిల్లా బాధ్యతలు అప్పగించాలని స్పష్టంగా కోరారు. లేని పక్షంలో నియోజకవర్గంలోనే ఉంటానని కూడా స్పష్టం చేశారు. ఈ తరుణంలో ఆయన ప్రాధాన్యత రీత్యా జిల్లాలో అన్ని వ్యవహారాలూ చూసుకునేలా సిఎం అంగీకరించారనే చర్చ బాలినేని వర్గీయుల్లో ఉంది. జిల్లా పాలనా పగ్గాలు బాలినేనికే అప్పగిస్తారా? లేదా? అనే చర్చ వచ్చినప్పుడు సానుకూల చర్చే కనిపిస్తోంది. బాలినేని కూడా ఇదే విషయంలపై సానుకూలంగానే చెబుతున్నారు. తాడేపల్లి వచ్చి వెళ్లే సమయంలో జిల్లాకు చెందిన పలువురు నేతలు బాలినేని వెంట ఉన్నారు. విమానాశ్రయం వరకూ వెళ్లిన నేతలు కూడా ఆయనతో అన్ని విషయాలూ చర్చించారు. అంతా సానుకూలంగానే ఉంటుందని బాలినేని జిల్లా నేతలతో చెప్పినట్లు సమాచారం. ఇదే విషయాన్ని పార్టీలో క్షేత్రస్థాయికి చేరవేస్తున్నారు. అయితే రెండ్రోజుల్లో దీనిపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. కోఆర్డినేటర్‌గా తప్పుకున్నందున బాలినేని సీనియారిటీ రీత్యా కేవలం నియోజకవర్గానికే పరిమితం కావడం సాధ్యం కాని పనే.. ఆయన గతంలో మాదిరిగా జిల్లాలో అన్ని వ్యవహారాలూ చూసుకునేలా సిఎం జగన్ నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనే భావన జిల్లా నేతల్లోనూ వ్యక్తమవుతోంది. పాలనాయంత్రాంగం మొత్తం వ్యవహారాలను నడిపే బాధ్యత మంత్రితో పాటు బాలినేనికి అప్పగించే అవకాశాలున్నాయంటున్నారు. బాలినేని మాటకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాలు వస్తాయని భావిస్తున్నారు. ప్రస్తుతం కోఆర్డినేటర్‌గా ఉన్నందున జిల్లాలో ఏడాది నుంచీ ఆయన పాత్ర పరిమితంగానే ఉంది. అనేక నియోజకవర్గాల్లో ఆయన అనుచరులుగా ఉన్న నేతలు ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఇక్కడకే వస్తున్నారు. కోఆర్డినేటర్ వ్యవస్థ వచ్చాక ఎంత మేరకు తన పరిధిలోని లేని వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలన్నదే ప్రశ్నార్థకంగా మారింది. పరిధిలోని లేని విషయాలను పట్టించుకోవద్దని కూడా స్పష్టత ఉంది. ఈ తరుణంలో జిల్లాలో ఆయన పాత్ర నామమాత్రంగానే మిగిలింది. కలెక్టర్, ఎస్పీల విషయంలోనూ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎవరి మాట ఎవరు వినాలి? అనే ఎజెండాతోనే సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రోటోకాల్ వ్యవహారాలు పెద్ద ఎజెండాగా ముందుకు వచ్చాయి. నేతల మధ్య దూరాన్ని కూడా పెంచాయి. మార్కాపురం ఘటనతోనే మంత్రి ఆదిమూలపు సురేష్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చింది. అధికారులపై పట్టులేనందున పనులు కావడం లేదనే చర్చ బాలినేని వర్గీయుల్లో పెరిగింది. ఈ జిల్లాలో బాధ్యత లేనందున పాలనా 3లో

జేసీకి సమస్యలు తెలియజేస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- జేసీ కె.శ్రీనివాసులు
- ప్రత్యేక స్పందనకు పోటెత్తిన అర్జీలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సంయుక్త కలెక్టర్ కె. శ్రీనివాసులు తెలిపారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న వీరి సమస్యలను తెలుసుకోవడానికి తొలిసారి బుధవారం కలెక్టరేట్లో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పలువురు ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను జెసి దష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కూడా ఉద్యోగులు ఈ కార్యక్రమానికి తరలి వచ్చారు. మొత్తం వందకు పైగా అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. విధుల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి ఇతర సమస్యల పరిష్కారంపై దష్టి పెడతామని జెసి ఉద్యోగులకు భరోసా ఇచ్చారు. 15 రోజులలోగా వీటికి పరిష్కారం చూపుతామన్నారు. పరిష్కార సాధ్యం కాని అర్జీలు ఉంటే అర్జీదారులను పిలిచి అందుకు కారణాలను వారికి తెలియజేస్తామన్నారు. తమ కోసం ప్రత్యేక స్పందన నిర్వహణకు చర్యలు చేపట్టిన కలెక్టర్, సంయుక్త కలెక్టర్, డి.ఆర్.ఓ.లకు ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, నారదముని, విపత్తుల నిర్వహణ డిపిఎం మాధురి పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి- మద్దిపాడు

మండల పరిధిలోని బసవన్నపాలెం, నందిపాడు, ఇనమనమెళ్లూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఒంగోలు కస్టర్ ఏపీడీ వెంకటస్వామి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేసవి తీసుకోవాల్సి జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ ధనుంజయవర్మ , ఎంపిపి వాకా అరుణా కోటిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

టూరిజం భూములు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తపట్నం : మండల పరిధిలోని కె.పల్లిపాలెం గ్రామంలోనున్న టూరిజం శాఖకు సంబంధించిన స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు బుధవారం పరిశీలించడం జరిగింది. స్థల వివరాల గురించి నివేదిక అందజేయాలని స్థానిక అధికారులను జేసీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు మండల సర్వేయర్లు, టూరిజం శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు **మద్దిపాడు** : టూరిజం శాఖకు సంబంధించిన భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. ఈ

కొత్తపట్నంలో భూములు పరిశీలిస్తున్న జేసీ

కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, డిటీ వెంకటేశ్వరరావు, విఆర్‌ఒ రాంబాబు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో శ్రీవేణు గోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవస్థానం ఛైర్మన్ పెంట్యాల జ్యోతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళ వారం రాత్రి బ్రహ్మోతవ్సాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారి దివి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సింహ వాహనంపై నృసింహ స్వామి అవతారం అలంకరణలో శ్రీవేణుగోపాల స్వామికి గ్రామోత్సం నిర్వహిం చారు బుధవారం



సింహవాహనంపై వేణుగోపాల స్వామి

రాత్రి శేష వాహనంపై విష్ణుమూర్తి అలం కరణతో గ్రామోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ మీనిశెట్టి శ్రీనివాస రావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పేరు సవరణ

పేరు:**పిన్నక హిమబిందు** భర్త పేరు: పిన్నక కిషోర్ బాబు పుట్టిన తేది: **25/08/1989** నివసించు గ్రామం: చీర్వానుప్పలపాడు నాగులుప్పలపాడు మండలం ప్రకాశం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ 523180 ఈ రోజు నుండి నా పేరు **చుండూరి హిమబిందు** గా మార్చబడింది

లింక్ డాక్యుమెంట్‌లు పోయినవి

నిమ్మగడ్డ ప్రసన్నకుమారి భర్త నాగేశ్వరరావు, డోర్‌నెం.4-22-66 చైతన్యపురి కాలనీ గుంటూరు, ప్రస్తుత నివాసం బృందావన్ గార్డెన్స్, అపోజిట్ ఇందిరమ్మ కాలనీ, 3వ లైను, నియర్, కొప్పోలు, ఒంగోలు ప్రకాశంజిల్లా నివాసం, నేను తేది. 20.04.2023న ఒంగోలు హెడ్ పోస్టాఫీసు దగ్గర నాయొక్క పని పూర్తి చేసుకొని అక్కడి నుండి ఆటోలో గాంధీరోడ్డులో షాపింగ్ నిమిత్తము షాపు వద్దకు వెళ్ళి చూచుకొనగా నా వద్ద యున్న ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు నెం. 4146/2004. లింక్ డాక్యుమెంటు నెం.5308/2003 గుంటూరు సబ్.రి. యిలాకా, లింకు డాక్యుమెంట్లు పోయినవి. ఎంత ప్రయత్నించినా అవి దొరకలేదు. లింకు డాక్యుమెంట్లును దొరికినా వారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచ వలసినది గా కోరుచున్నాను

ఇట్లు
నిమ్మగడ్డ ప్రసన్న కుమారి
బృందావనం గార్డెన్స్
అపోజిట్ ఇంద్రమ్మ కాలనీ
3వలైన్ ,కొప్పోలు దగ్గర ,ఒంగోలు
సెల్ : 9849556193

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO 238/2022
O.S.NO. 537/2022

నల్లూరి రత్తమ్మ ...వాది
వర్సెస్
నల్లూరి వెంకటేశ్వర్లు మరియు ఇతరులు ..ప్రతివాది

To
4వ రెస్పాండెంట్
నల్లూరి రాజశేఖర్ అలియాస్ రాజా.
తండ్రి లేట్ రాధాకృష్ణమూర్తి, వయస్సు: 35 సం.లు
షిర్డిసాయి అప్పర్ ప్రైమరీ స్కూల్ దగ్గర, టీచర్స్ కాలనీ, పోలీస్ ఫ్లాట్స్ 1 వ ఇల్లు, వెస్ట్ ఫేస్, ప్రగతి నగర్, ఒంగోలు,ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. నెం.238/2022 మరియు ఓ.ఎస్.537/2022లో మీరు 4వ రెస్పాండెంట్ అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ఒంగోలు డిస్ట్రిట్ ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 21/06/2023 న ఉదయం 10:30 గం॥లకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన IA NO 238/2022 లొ మీకు అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఐ.ఎ మరియు ఓ. ఎస్ ను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

ఇట్లు
ఒంగోలు, **పంగులూరి గోవిందయ్య**
తేది: **04.05.2023** వాది తరపున న్యాయవాది,
ఒంగోలు

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP NO 89/2021
OS NO 440/2018

చెన్నయపాలెం రత్తమ్మ ......DHR
వర్సెస్
దామచర్ల కోటేశ్వరమ్మ (లేటు) మరియు ఇతరులు ......JDRs

To
3వ రెస్పాండెంట్
చెన్నారెడ్డి శ్రీలత భర్త చెన్నారెడ్డి రాజా,
వయస్సు: 41 సం.లు, హిందూ, ముప్పరాజు పాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు ఇ.పిలో మీరు 3వ రెస్పాండెంట్ అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 18-05-2023 ఉదయం 10:30 నిమిషాలకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన ఇ.పిలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన ఇ.పిను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు
ఒంగోలు, **పంగులూరి గోవిందయ్య**
తేది: **03.05.2023** వాది తరపున న్యాయవాది,
ఒంగోలు

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO. 537/2022

నల్లూరి రత్తమ్మ .... వాది
వర్సెస్
నల్లూరి వెంకటేశ్వర్లు మరియు ఇతరులు..ప్రతివాది

To
4వ ప్రతివాది
నల్లూరి రాజశేఖర్ అలియాస్ రాజా,
తండ్రి లేట్ రాధాకృష్ణమూర్తి, వయస్సు: 35 సం.లు
షిర్డిసాయి అప్పర్ ప్రైమరీ స్కూల్ దగ్గర, టీచర్స్ కాలనీ, పోలీస్ ఫ్లాట్స్ 1 వ ఇల్లు, వెస్ట్ ఫేస్, ప్రగతి నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా

పై నెంబరు ఓ.ఎస్.537/2022 లో మీరు 4వ ప్రతి వాది అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ఒంగోలు డిస్ట్రిట్ ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 21/06/2023 ఉదయం 10:30 గం.లకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన దావా లో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన దావాను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

ఇట్లు
ఒంగోలు, **పంగులూరి గోవిందయ్య**
తేది: **04.05.2023** వాది తరపున న్యాయవాది,
ఒంగోలు

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 375/2021 (IA 3/2021) in
FDIA : 439/2016 in
OS : 40/2008.

Between:-
జాగర్లమూడి రాములమ్మ (died) వగైరాలు ..... పిటిషనర్స్
మరియు
పిల్లుట్ల వెంకాయమ్మ (died) వగైరాలు ....రెస్పాండెంట్సు

To
R9 పిల్లుట్ల శ్రీనివాసరావు S/o నాగభూషణం
జాగర్లమూడి, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 12-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: **12-05-2023** ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 373/2021 (IA 1/2021) in
FDIA : 439/2016 in
OS : 40/2008.

Between:-
జాగర్లమూడి రాములమ్మ (died) వగైరాలు .....పిటీషనర్స్
మరియు
పిల్లుట్ల వెంకాయమ్మ (died) వగైరాలు ....రెస్పాండెంట్సు

To
R9 పిల్లుట్ల శ్రీనివాసరావు S/o నాగభూషణం
జాగర్లమూడి, యద్దనపూడి మండలం, బాపట్లజిల్లా,

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 12-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: **12-05-2023** ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 371/2021 (IA 2/2021) in
FDIA : 440/2016 in
OS : 40/2008.

Between:-
జాగర్లమూడి రాములమ్మ (died) వగైరాలు .. పిటిషనర్స్
మరియు
పిల్లుట్ల వెంకాయమ్మ (died) వగైరాలు ....రెస్పాండెంట్సు

To
R9 పిల్లుట్ల శ్రీనివాసరావు S/o నాగభూషణం
జాగర్లమూడి, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 12-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: **12-05-2023** ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA :374/2021 (IA 2/2021) in
FDIA : 439/2016 in
OS : 40/2008.

Between:-
జాగర్లమూడి రాములమ్మ (died) వగైరాలు .. పిటిషనర్స్
మరియు
పిల్లుట్ల వెంకాయమ్మ (died) వగైరాలు ....రెస్పాండెంట్సు

To
R9 పిల్లుట్ల శ్రీనివాసరావు S/o నాగభూషణం
జాగర్లమూడి, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 12-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: **12-05-2023** ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 372/2021 (IA 3/2021) in
FDIA : 440/2016 in
OS : 40/2008.

Between:-
జాగర్లమూడి రాములమ్మ (died) వగైరాలు .....పిటీషనర్స్
మరియు
పిల్లుట్ల వెంకాయమ్మ (died) వగైరాలు ....రెస్పాండెంట్సు

To
R9 పిల్లుట్ల శ్రీనివాసరావు S/o నాగభూషణం
జాగర్లమూడి, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 12-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: **12-05-2023** ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA : 370/2021 (IA 1/2021) in
FDIA: 440/2016 in
OS : 40/2008.

Between:-
జాగర్లమూడి రాములమ్మ (died) వగైరాలు ..... పిటిషనర్స్
మరియు
పిల్లుట్ల వెంకాయమ్మ (died) వగైరాలు ....రెస్పాండెంట్సు

To
R9 పిల్లుట్ల శ్రీనివాసరావు S/o నాగభూషణం
జాగర్లమూడి, యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 12-05-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదా తేది: **12-05-2023** ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH.శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

హత్యచేసి .. రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించి..

హత్యకేసులో నిందితుడు అరెస్టు

వివరాలు వెల్లడించిన ఎస్‌పి

ప్రజాశక్తి- అద్దంకి

ఓ వ్యక్తిని హత్యచేసి రోడ్డు ప్రమాదం చిత్రీకరించేందుకు ప్రయత్నించిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి వివరాలు వెల్లడించారు. ఎస్‌పి కథనం ప్రకారం... గత నెల 10న బాపట్ల జిల్లా, బల్లికువర మండలం. కూకట్లపల్లికి చెందిన ఓరుగంటి శ్రీనివాసరావు అనే వ్యక్తి అద్దంకి పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. తన తమ్ముడు ఓరుగంటి స్వామి (34)అద్దంకి నుండి మేదరమెట్ల వెళ్లే దారిలో నల్లవాగు బ్రిడ్జి దాటిన తరువాత నామ్ రహదారికి తూర్పు వైపున ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ వెంచర్‌కు సంబంధించిన ఖాళీ స్థలంలో తలకు బలమైన రక్త గాయమై కుడి కాలు విరిగి చనిపోయి ఉన్నాడని తెలిపాడు. దీంతో సిఐ రోశయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతుడు జేబులోని సెల్ ఫోల్ ఫోను స్వాధీనం చేసుకున్నాడు. అనంతరం ఫోన్‌లోని కాల్ డేటాను పరిశీలించారు. మృతుడు ఎక్కువసార్లు మాట్లాడిన ఓ నంబరును గుర్తించారు. ఆ నంబరు గురించి మృతుడి అన్నదమ్ములు, బంధువుల ఆరా తీశారు. వారు ఆ ఫోన్ నంబరు పల్నాడు జిల్లా, వినుకొండ మండలం, ఏనుగుపాలెం గ్రామానికి చెందిన దావులూరి రాంబాబుదిగా గుర్తించారు. దీంతో పోలీసులు రాంబాబును అదుపులోకి తీసుకొని విచారించగా తానే స్వామిని హత్యచేసినట్లు ఒప్పుకున్నాడు.

మృతుడు స్వామి, రాంబాబు స్నేహితులు. ఇద్దరమూ కలిసి వినుకొండ మండల పరిధిలోని గోకనకొండలో ఓ రైస్‌మిల్లును అద్దెకు తీసుకొని వ్యాపారం చేశారు. వడ్ల కొనుగోలు నిమిత్తం రాంబాబు మృతుడు స్వామికి లక్షరూపాయలు ఇచ్చాడు. ధాన్యం రవారణా కోసం ట్రక్కు ఆటోను మృతుడి పేరుతో కొనుగోలు చేశారు. మిల్లు ప్రారంభించిన 20 రోజుల తర్వాత మతుడు అనారోగ్యంతో ఇంటికి వెళ్లిపోయాడు. వడ్ల కొనుగోలు కోసం రాంబాబు ఇచ్చిన లక్ష రూపాయలను మృతుడు సొంత అవసరాలకు వినియోగించుకున్నాడు. తర్వాత మిల్లు మూతపడింది. గత 2 నెలల నుంచి మతుడు బొడ్డువానిపాలెం రైస్ మిల్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో తాను ఇచ్చిన లక్షరూపాయలు ఇవ్వమని మృతుడిని రాంబాబు పలుమార్లు కోరాడు. మృతుడు ఏదో ఒక కారణంగా చెబుతూ డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడు. దీంతో స్వామిని చంపాలని రాంబాబు పథకం వేసుకున్నాడు. అందులో భాగంగా గత నెల 8న రాంబాబు మతుడ స్వామికి ఫోన్ చేసి డబ్బులు కావాలని అడిగాడు. ఏ విషయం మరుసటి రోజు చెబుతానని మృతుడు చెప్పాడు. మరుసటి రోజు మతుడు స్వామిచ నిందితుడు రాంబాబుకు ఫోన్ చేసి డబ్బులు అందలేదని తర్వాత ఇస్తానని చెప్పాడు. దీంతో ఆగ్రహానికి గురైన రాంబాబు పథకం ప్రకారం ఈనెల 9న రాత్రి సమయంలో ఆటోలో అద్దంకికి వచ్చాడు. స్వామికి ఫోన్ చేసి బిర్యాణి తిందామని పిలిచాడు. దీంతో స్వామి వచ్చాడు. ఇద్దరు కలిసి రెండు బిర్యానీలు తీసుకొని అద్దంకి నుంచి మేదరమెట్ల వెళ్లే దారిలో నల్లవాగు బ్రిడ్జి దాటిన తరువాత ఖాళీ ప్రదేశానికి వెళ్లాడు. బిర్యాణి తిన్న తర్వాత రాంబాబు తన డబ్బుల విషయం గురించి రాంబాబును అడిగాడు. దీంతో ఇద్దరు గొడవ పడ్డారు. అనంతరం మృతుడు బైకుపై బయలు దేరాడు. అదే సమయంలో రాంబాబు ఆటోతో వేగంగా బైకు ఢీకొట్టాడు. అనంతరం స్వామిని ఆటోతో తొక్కించాడు. అనంతరం స్వామి చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాతా రాంబాబు మేదరమెట్ల మీదుగా ఇంటికి వెళ్లాడు. ఆటోను ఇంటి వద్ద పెట్టి వైజాగ్ వెళ్లిపోయాడు.

వివరాలు వెల్లడిస్తున్న బాపట్ల ఎస్‌పి వకుల్ జిందాల్

పోలీసు సిబ్బందికి అభినందనలు

హత్యకేసును చాక్యచక్యంగా చేధించిన అద్దంకి సిఐ రోశయ్య,ఎస్ఐ సమందర్ వలి, హెడ్‌కానిస్టేబుల్ జి. అంజమ్మరావు, కానిసేబ్టుల్ వైవి.సాగర్‌బాబను ఈ సందర్భంగా ఎస్‌పి అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను వంద శాతం సామర్ధ్యంతో నడపాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా సంఘాల నేతలతో పోలీసులు వాగ్వివాదానికి దిగారు. సుమారు గంటల పాటు రాస్తారోకో చేయటంతో వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు కార్మిక సంఘాల నాయకులను బలవంతంగా అడ్డుకొని పక్కకు లాగేశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య తోపులాట జరిగింది. రాస్తారోకోలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అంధ్ర మాల్యాద్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాష్‌రావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు పరిటాల కోటేశ్వరరావు, ఇండిపెండెంట్ లేబ ర్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాసరి సుందరం, సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, జజ్జూరి జయంతి బాబు, పెంట్యాల హనుమంతరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, ఒంగోలు నగర అధ్యక్షులు సిహెచ్.రాంబాబు, టి.మహేష్, మున్సిపల్ నగర నాయకులు శ్రీరామశ్రీనివాసరావు, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురాం, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎల్ రాజశేఖర్, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ ఏఐటియుసి పట్టణ కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఏఐయఫ్‌టియు న్యూ జిల్లా కార్యదర్శి యం.యస్.సాయి, ఐద్వా అధ్యక్షురాలు సయ్యద్ షమ్మీ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వేసుపోగు బాలకోటయ్య, సిఐటియు కార్యదర్శి బంకా సుబ్బారావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యం.అయ్యపరెడ్డి పాల్గొన్నారు.

బాపట్లలో వామపక్షాల నిరసన ప్రదర్శన..

బాపట్ల: విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి కార్మికులు, ప్రజాస్వామికవాదులు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శ సిహెచ్.గంగయ్య అన్నారు. బుధవారం బాపట్లలో విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకోవాలని కోరుతూ సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, బిఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, పట్టణంలోని తవ్వకాల్వ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను మోడీ భారీ నుండి కాపాడుకోవటానికి వామపక్షాలు ఏకం కావాలన్నారు. అధికార, ప్రతిపక్ష ఎంపీలు మోడీ చేతిలో కీలుబొమ్మలుగా మారాయన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత అన్నారు. ప్రదర్శనలో సిపిఐ నాయకులు తన్నీరు సింగరకొండ, జె.బి.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు పఠాన్ రాజేష్, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయరహదారిపై రాస్తారోకో

మార్కాపురం రూరల్: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సిఐటియు నాయకులు డికెఎం రఫీ పేర్కొన్నారు. బుధవారం సిఐటియు మార్కాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పరిశ్రామికవాడ నందు గల జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, బాల శేషయ్య, రాములు, ప్రకాశం పాల్గొన్నారు.

పత్రికలతో సమాజ చైతన్యం

ప్రజాశక్తి-బాపట్ల

సమాజ చైతన్యానికి, మానవ వికా సానికి పత్రికలు ఎంతగానో తోడ్పడ తాయని ప్రముఖ కవి. ప్రజా వైద్యులు డాక్టర్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. సాహితి భారతి ఆధ్వర్యంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి పత్రికలు వారధిగా పని చేస్తూ ఉంటాయన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహ వర్మ. కార్యక్రమంలో ఆదం షఫీ, ఎన్. కష్ణ ,ఎం. జాకాబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు, రెంటాల మురళీ, రాధాకష్ణమూర్తి, పువ్వాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

జిల్లా పాలనాపగ్గాలపైనే దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

యంత్రాంగంపైనా పట్టు ప్రశ్నార్ధకమైంది. పరిధులను కూడా కొన్ని సందర్భాల్లో గుర్తుచేసుకోవాల్సి వస్తోంది. ఒంగోలు డిఎస్పీ విషయంలోనూ ఇదే కారణంతో సమస్య తలెత్తిందంటున్నారు. బాలినేనితో సంబంధం లేకుండా కూడా తన నియోజకవర్గ పరిధిలోనే కీలక అధికారి బదిలీ జరగడం వివాదానికి దారితీసింది. జిల్లాలో పార్టీలో సమస్యలు, నాయకత్వ విషయాలు, ఇతర అంశాలను వదిలిపెట్టి ఇతర జిల్లాలో పార్టీ వ్యవహారాలు చూడటం కూడా ఆయనకు సంతృప్తిగా లేదు. దీని వల్ల ఇక్కడ జోక్యం చేసుకొని పరిష్కరించేవాళ్లు లేరనే భావన కూడా పార్టీ వర్గాల్లో పెరిగింది. ఈ కారణాలతోనే బాలినేని కోఆర్డినేటర్‌గా తప్పుకున్నారన్నది స్పష్టం. ఇక ఇతర అనేక వివాదాలు కూడా ఆయన చుట్టూ ఇటీవల కాలంలో పెరిగాయి. అవి ఎంత మేరకు చర్చకు వచ్చినా అవన్నీ ఆర్థిక అంశాలకు సంబంధించినవే.. ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు చేస్తున్నాయి. వాటికి ఆయన కూడా స్పందించి వివరణలు ఇచ్చారు. ఏదేమైనా బాలినేని అనుచరులు మాత్రం ఆయనకు జిల్లా బాధ్యతలు అప్పగించాలనే భావనలో ఉన్నారు. జిల్లాలో ఆయన అన్ని వ్యవహారాల బాధ్యతలు అప్పజెప్పేలా సిఎం జగన్ నిర్ణయం తీసుకుంటారని ఎదురుచూస్తున్నారు.

శ్యామూల్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి- కొల్లూరు

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కిష్కిందపాలెంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గుంటూరు శామ్యూల్ అనే వ్యక్తి రోజులాగే ఉపాధి పనులకు వెళ్లాడు. పనులు చేస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న కిష్కిందపాలెం సర్పంచి గుంటూరు నీలాంబరం, తోకలవానిపాలెం సర్పంచి టి. కష్ణమోహన్, ఉపాధి హామీ పథకం సిసి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రజాకారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.సుబ్బారావు తదితరులు శ్యామూల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కష్ణమోహన్ మాట్లాడుతూ ఉపాధి పనలు చేస్తూ మృతిచెందిన గుంటూరు శామ్యూల్ కుటుంబ సభ్యులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేసి ఆదుకోవాలన్నారు.

ఉరేసుకొని కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- అద్దంకి

ఉరేసుకొని ఓ కార్మికుడు ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కుంకుపాడు గ్రామ పరిధిలోని కల్లం స్పిన్నింగ్ మిల్లు సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సమందర్ వలి కథనం ప్రకారం... ఒరిస్సా రాష్ట్రం బద్రక జిల్లా, గీరమటి గ్రామానికి చెందిన మానస్ మాలిక్ (31) కళ్లం స్పిన్నింగ్ మిల్లులో షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. స్పిన్నింగ్ మిల్లులో పని చేయడం తనకు ఇష్టం లేదని, స్వగ్రామానికి వచ్చి అక్కడే ఏదో ఒక పనిచేసుకుంటామని నాలుగు రోజుల క్రితం మృతుడు తమ తండ్రికి ఫోన్‌లో చెప్పాడు. మాలిక్ తండ్రి ఇక్కడకు రావద్దని అక్కడే కొద్ది రోజులు ఉండాలని చెప్పాడు. దీంతో మాలిక్ మనస్తాపానికి గురయ్యాడు. మంగళవారం రాత్రి డ్యూటీకి వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడు. బుధవారం ఉదయాన్నే ఇంటి నుంచి బయటకు వెళ్లి మిల్లుకు వెళ్ళే దారిలోని పొలాల్లో ఉన్న వేప చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు ప్పాలడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మహత్యకు ప్పాల్పడిన మాలిక్

రోడ్డు ప్రమాదంలో..

వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- సంతమాగులూరు

కంటైనర్ ఢీకొన్న ఘటనలో ఓ వద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని కొమ్మాలపాడు బస్టాండ్ సెంటర్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఏల్చూరు యానాది కాలనీకి చెందిన తుమ్మూరి కోటేశ్వరరావు (70) మృతిచెందాడు. మృతుడు బైకుపై కుందుర్రు గ్రామానికి పనులు ముగించుకుని తిరిగి ఏల్చూరు వస్తున్నాడు. ఈక్రమంలో కొమ్మాలపాడు గ్రామం వద్ద అద్దంకి–నార్కెట్ పల్లి హైవే రహదారి ఎక్కే క్రమంలో అద్దంకి వైపు నుంచి హైదరాబాదు వైపు వెళు _న్నా కంటైనర్ లారీ ఢీకొంది. దీంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే మతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి- అమృతలూరు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని గోవాడ గ్రామంలో మానమ్మకం జగనన్నే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల నరేంద్ర కుమార్ , వైసిపి మండల అధ్యక్షుడు ఎలవర్తి సురేష్, మోదుకూరి హరిబాబు ,దేవస్థానం చైర్మన్ సిహెచ్ విసి.చౌదరి, ఎంపిటిసి దేవరకొండ శ్రీనివాసరావు, వైసిపి గ్రామ అధ్యక్షుడు మండవ శ్రీరామమూర్తి, బలిజేపల్లి శివ నాగమల్లేశ్వరరావు, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ బంధిలి చెత్తయ్య, చందోలు సుందర్రావు, నలుకుర్తి సుధాకర్ , దేవరకొండ సత్యవతి, మునిపల్లి జకరయ్య,నూతలపాటి సురేష్ ,పావులూరి సుబ్బారావు, తాడికొండ సీతారామయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రజింత్ బాషా

వికలాంగుల హక్కులు సంరక్షించాలి

కలెక్టర్ రంజిత్ బాషా

పజాశక్తి - బాపట్ల జిల్లా

వికలాంగుల హక్కుల సంరక్షణకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తెలిపారు. వికలాంగుల సంరక్షణపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆధ్వరంలో జిల్లా కమిటీ తొలి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం, హక్కుల సంరక్షణ కోసం 2016లో ఏర్పాటైన చట్టాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. రాజ్యాంగంలోని 72వ ఆర్టికల్ ఆధారంగా చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. 22 మందితో జిల్లాస్థాయి కమిటీ ఏర్పాటైనట్లు కలెక్టర్ ప్రకటించారు. మానసిక వికలాంగుల సంరక్షణపై పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగుల వత్తి నైపుణ్యాల వద్ధికోసం అనుబంధ శాఖల అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేక క్రీడలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, డిఆర్‌డిఎ పీడీ అర్జున్ రావు, డిపిఒ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్‌ఛార్జి అధికారి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

7నుంచి క్రికెట్ శిక్షణ

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు ఉప కేంద్రంలో ఎసిఎ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి క్రికెట్‌లో శిక్షణ ఇస్తున్నట్లు కోచ్ శివనాగేశ్వరరావు తెలిపారు. ప్రకాశం జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి కె.నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆటలపై ఆసక్తిఉన్న యువతను ప్రోత్సహించేందుకు వేసవిలో ప్రత్యేకంగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్చూరులోని ఇంకొల్లు రోడ్డులోనున్న డిగ్రీ కళాశాల ప్రాంగణంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తికల యువకులు తమ పేర్లను ఈనెల 6 లోపు నమోదు చేసుకోవాలని కోరారు. 7 నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు.

'విశాఖ ఉక్కు' ప్రైవేటీకరణ దుర్మార్గం

పలు చోట్ల రాస్తారోకోలు

ప్రజాశక్తి - చీరాల

ఎందరో త్యాగమూర్తుల ఉద్యమాల ఫలితంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుగా సాధించుకున్నామని, ఆహక్కును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తూ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విశాఖ స్టీల్ ప్లాంట్ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు సిఐటియు, సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజుందర్ మాట్లాడుతూ విశాఖపట్నం

రేపల్లెలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కారు చౌకగా విదేశీ కంపెనీ ఫోస్కోకు కారు చౌకగా అప్పజెప్పన బిజెపి ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రూ 2 లక్షల కోట్లు విలువ చేసే కంపెనీని మూడున్నర వేల కోట్లకు కారుచౌకగా కట్టబెట్టడాన్ని ప్రజలు వ్యతిరేకించి వీధిలోకి వచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై అన్ని రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్ ప్రజా సంఘాలు ప్రజలు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వసంతరావు, సిపిఎం నాయకులు ఎం.బాబూరావు,కొండయ్య, సిపిఐ నాయకులు ఎం. వెంకట్రావు, టిడిపి నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, కౌతరపు జనార్ధన్, జనసేన నాయకులు శివరాం ప్రసాద్, అన్నవరం దిలీప్ కుమార్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ హలీం, వెంకటేశ్వర్లు, నారపరెడ్డి, సుబ్బారావు, అయ్యప్పరెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు .**అద్దంకి :** విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సిపిఎం,టిడిపి, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి గుంజి వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం లక్షల కోట్ల విలువైన విశాఖ ఉక్కును కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెట్టాలని చూస్తుందన్నారు. ప్రజాసంఘాల నాయకులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మిక మహా ఉద్యమంలో నాడు 32 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడం దుర్మార్గమని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రావులపల్లి వెంకట్రావు, పరిటాల పవన్ కుమార్, సుధాకర్రావు, పి.ఆదాం, ఫ్రూట్ వెండర్స్ సభ్యులు రావులపల్లి కోటేశ్వరరావు సిపిఎం, తెలుగుదేశం, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **కొల్లూరు :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ స్థానిక బస్టాప్ సెంటర్ వద్ద కార్మిక సంఘాలు,. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ నాయకులు బాబిరెడ్డి ప్రభాకర్, సిపిఎం మండల నాయకులు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ ఎనిమిది వందల రోజులుగా విశాఖ స్టీల్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తున్నప్పటికిని కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం దుర్మార్గమని తెలిపారు. **రేపల్లె :** విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బస్టాండ్ సెంటర్‌లో కార్మికసంఘాలు, అఖిలపక్ష రాజకీయ పార్టీలు టిడిపి, సిపిఎం, సిపిఐ, జనసేన, జైభీమ్, సిపిఐ ఎంఎల్ ఆధ్వరయంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్. మణిలాల్, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు పి.నాగాంజ నేయులు, టిడిపి పట్టణ నాయకులు జివి.నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు ఆర్.మహేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎం.శోభరాణిలు ,జైభీమ్ పార్టీ బాపట్ల జిల్లా నాయకుడు పి.సుబ్బారావు మాట్లాడారు. మూడు లక్షల కోట్ల విలువ చేసే విశాఖఉక్కు పరిశ్రమను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు 9,000 కోట్లకు అమ్మాలని చూస్తుందన్నారు. ఈ నిర్ణయాన్ని తక్షణం విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు . ఎఐటియు, సిఐటియు నాయకులు జి.బాలాజీ, జి.రామారావు, డి.శంకర్, డి.రమేష్ రాంజీ, బి.మల్లి, ఎం.ఈశ్వరరావు, ఎం.ప్రసాద్, కె.ఆస్విరాదం, ఎస్.శివశంకర్, వై.నవీన్ పాల్గొన్నారు **భట్టిప్రోలు :** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాలు బారులు తీరి నిలిచాయి. ప్రయాణికులు ఇబ్బందులకు గురరయ్యారు. ఎస్ఐ అంబటి చంద్రశేఖర్ ఆందోళన కారులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.కష్ణమోహన్, జి.సుధాకర్, ఎం. సత్యనారాయణ, నాగ మల్లేశ్వరరావు, సిపిఐ నాయకుడు బాలాజీ, టిడిపి నాయకులు టి.సాయిబాబా, కుక్కల వెంకటేశ్వరరావు, కాంగ్రెస్,జనసేన నాయకులు పాల్గొన్నారు. **పంగులూరు :** విశాఖ ఉక్కు ప్రైవేకటీకరణకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిoచారు. బస్టాండ్ సెంటర్‌లో వాహనాలు నిలిపి విశాఖ ఉక్కు పరిరక్షణకై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు రాయిని వినోద్ బాబు, మండల కార్యదర్శి తలపనేని రామారావు, సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తలపనేని సుబ్బారావు, అంకిరెడ్డి రంగారావు, బాచిన శ్రీనివాసరావు ,దాసరి సాల్మన్, బాచిన ఆంజనేయులు పాల్గొన్నారు **చెరుకుపల్లి :** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు నిరసనగా స్థానిక ఐలాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె.శరత్, అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు. **చిన్నగంజాం :** విశాఖ ఉక్కు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని సిఐటియు బాపట్ల జిల్లా కార్యదర్శి జి. ప్రతాప్ కుమార్ తెలిపారు. విశాఖ ఉక్కు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో పుల్లారావు, రమేష్, యాకోబు,కష్ణ, ఏసోబుపాల్గొన్నారు.

చీరాలలో రాస్తారోకో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుదర్

భట్టిప్రోలులో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

అద్దంకిలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

పంగులూరులో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

- వర్షానికి దెబ్బతిన్న వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలి

- సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య

ప్రజాశక్తి - బాపట్ల

అకాల వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షం వర్షం కారణంగా మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. వర్షానికి తడవడంతో మొక్కజొన్న రంగు మారినట్లు తెలిపారు. కల్లాల్లోని మిర్చి తడవడంతో తాలు కాయలు వచ్చినట్లు తెలిపారు. మొక్కజొన్న ధర క్వింటా రూ.1,950 నుంచి రూ.17 పడిపోయినట్లు తెలిపారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను అధికారులు పరిశీలించి నష్టానాన్ని అంచనా వేసి నిదివేకలు ప్రభుత్వానికి పంపి రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాల వర్షాలకు పంట నష్టపోయిన అన్న దాతలను ఆదుకోవడంలో ప్రజా ప్రతినిధుల నుంచి స్పందిన కరువైందని గంగయ్య విమర్శించారు. మంగళవారం నిర్వహించిన బాపట్ల జిల్లా రివ్యూ కమిటీ సమావేశంలో ప్రజాప్రతినిధులు అకాల వర్షాలకు రైతులు నష్టపోయిన అంశం గురించి ప్రస్తావించలేదన్నారు. పంట నష్టంపై అధికార పక్షం నాయకులు స్పందించకపోవడం పట్ల రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. తక్షణమే స్పందించి రైతు భరోసా కేంద్రాల ద్వారా తడిసిన వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. గతంలో ఆర్బికేల ద్వారా వ్యవసాయ ఉత్పత్తిలను కొనుగోలు చేస్తామని అధికారులు ప్రకటించారు. ఇప్పటివరకు కిలో గింజ సైతం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయలేదన్నారు. వ్యాపారులు సిండికేట్ అయి ధరలను పతనం చేస్తున్నారు. అర్‌బికెల ద్వారా మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వేమూరు రేపల్లె నియోజకవర్గాల్లో అధిక శాతం రైతులు పసుపు పంటను పండించినట్లు తెలిపారు. గిట్టుబాటు ధర లేక రైతులు తక్కువ ధరకేపంటను విక్రయించుకోవాల్సి వస్తుందన్నారు. పసుపును క్వింటా రూ.11 వేల మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వేమూరులో పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 4 మే 2023

కొండపి సిఐగా పాండురంగారావు

ప్రజాశక్తి-కొండపి

సిఐ పాండురంగారావు

కొండపి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పాండురంగారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన సిఐ మాతంగి శ్రీనివాసరావు ఇటీవల మార్కాపురంలో జరిగిన సిఎం ప్రోగ్రాంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి కారును ఆపారని, దీంతో ఆయనను బదిలీ చేశారనే ప్రచారం జరుగుతోంది. సిఐ పాండురంగారావు ఒంగోలు పోలీసు ట్రైనింగ్ కళాశాల నుంచి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిఐ పాండురంగారావు మాట్లాడుతూ కొండపి సర్కిల్ పరిదిలోని పొన్నలూరు, మర్రిపూడి, కొండపి మండలాలలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా చూస్తానన్నారు. గ్రామాలలో ఎటువంటి సంఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు.

పట్టుపురుగుల పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి-దొనకొండ

మండలంలోని చందవరం రైతుభరోసా కేంద్రంలో రైతులకు పట్టుపురుగుల పెంపకంపై జిల్లా పట్టు పరిశ్రమ శాఖాధికారి డాక్టర్ పి.సుజయ్‌కుమార్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టు పురుగుల పెంపకం, మల్బరీ సాగులో మెళకువలు, లాభ నష్టాల గురించి వివరించటం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం పట్టు పరిశ్రమలో అందించే పథకాల గురించి ఆయన వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చని, ప్రతి రైతు పట్టు పురుగుల పెంపకంపై ఆసక్తి పెంచుకుని ఆర్థికంగా ఎదగాలంటూ సుజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం ఏడీఎస్ నారాయణరెడ్డి, సర్పంచ్ వజ్రగిరి రాణి సొలోమన్, ఫీల్డ్ అధికారి సురేంధ్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

పామూరులో గోల్డ్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-పామూరు

గోల్డ్‌షాప్‌ను ప్రారంభిస్తున్న శిద్దా

పామూరు పట్టణంలో కనిగిరి రోడ్ నందు నల్లమల జ్యుయలరి షాపు యజమాన్యం నల్లమల ఆంజనేయులు, నల్లమల అనిల్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన నల్లమల జ్యుయలరీ షాపును రాష్ట్ర మాజీమంత్రి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శిద్దా రాఘవరావు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ పామూరు పట్టణంలో నూతనంగా అందుబాటులోకి వచ్చిన నల్లమల జ్యుయలరి షాప్ వ్యాపారం దినదినాభివద్ధి చెంది, వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం నల్లమల జ్యుయలరి యజమాన్యం శిద్దా రాఘవరావుకు చిత్రపటం అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు, బలకొండలరావు, తాళ్లూరి మురళి పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడిని అరెస్ట్ చేయాలి

దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దళిత మైనర్ బాలికను మోసపు మాటలతో తీసుకెళ్లి, అత్యాచారం చేసిన పెత్తందారీ నిందితుడిని అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. పెత్తందారీ నిందితుడి చేతిలో అత్యాచారానికి గురై గర్భం దాల్చి, ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న దళిత మైనర్ బాలికను, ఆమె తల్లిని నాగేంద్ర మంగళవారం పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. బాలిక కిడ్నాప్ అత్యాచారం కేసులో పెత్తందారీ నిందితుని అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో దారా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వవిద్యార్థుల వితరణ

80 వేల విలువైన స్టీలు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు 80 వేల రూపాయలు విలువ చేసే స్టీలు సామాగ్రిని ఉచితంగా అందజేశారు. 1987-88 సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు బుధవారం స్టీల్ స్టాండు, 500 ప్లేట్లను పాఠశాల సిబ్బందికి అందజేశారు. విద్యార్థుల వితరణ పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులిలాజర్ సంతోషం వ్యక్తం చేశారు.సర్పంచ్ యాదాల సాయికిరణ్, గోష్ఠ రామారావు, పరకోటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఎపి రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

వినతిపత్రం అందజేస్తున్న ఎపి రైతుసంఘం నాయకులు

వ్యవసాయాన్ని జీవనోపాధిగా నమ్ముకొని జీవిస్తూన్న రైతాంగ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీవో హోంలో ఎపి రైతుసంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కృష్ణయ్య మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు ధరలు పెంచడం దారుణమన్నారు. పంటల సాగుకు పెట్టుబడులు అధికస్థాయిలో పెరుగుతున్నాయన్నారు. దీంతో రైతులు వ్యవసాయం చేయలేక కుటుంబాన్ని పోషించుకోలేక ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర వ్యవసాయం చేసే రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర లేక మార్కెటింగ్‌లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతు భరోసా పేరుతో కేంద్రం ఇచ్చే దాన్ని కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా రూ.13,500 ఇవ్వడం ద్వారా రైతులకు పెద్దగా ఒరిగిందేమీ లేదన్నారు. అకాలవర్షాల కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతునూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలన్నారు. రైతుల పట్ల ప్రభుత్వాలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే కేరళ తరహా రుణ వియోచన చట్టం తెచ్చి రుణమాఫీ చేసి రైతు సోదరుల ఆత్మహత్యలు ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిధుల కోత విధించడం సరికాదన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుల్ని అదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలపై ఉందన్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో 67 శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, పాలకులకు ఏ మాత్రం రైతాంగంపై ప్రేమ ఉన్నా వెంటనే పెట్టుబడి సాయం కింద నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశంకు వరప్రసాదిని అయిన శ్రీపూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావటం కోసం సరిపడా నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి పశ్చిమ ప్రాంతాన్ని కరువు కోరల నుండి కాపాడాలన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పలు సమస్యలతో కూడిన వినతిపత్రంను ఉప కలెక్టర్ కార్యాలయ పరిపాలనా అధికారి హరిబాబుకు అందజేశారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలి వెంకటరామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, ఆర్. తిరుపతయ్య, ఓర్సు అడివయ్య, యేర్వ పాపిరెడ్డి, పెద్దిరాజు, ఆర్. రంగారెడ్డి, షేక్ నబిరసూల్, చంద్రశేఖర్‌రెడ్డి, షేక్ బుజ్జి, యలబంద, ఆర్. క్రిష్ణమూర్తి, వెంకటేశ్వర్‌రెడ్డి, మాలపాటి పోలిరెడ్డి, బొగ్గు రామిరెడ్డి, పి. రంగారెడ్డి, కె. ప్రభాకర్, అప్పలస్వామి, జానపాటి సుబ్బయ్య పాల్గొన్నారు.

భావి పౌరులకు

సైన్స్ దూరం చేయడం ప్రమాదకరం

అసోసియేట్ ప్రొఫెసర్ కాలేషాబాషా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కొమ్మోజు శ్రీనివాసరావు

పాఠశాలస్థాయి నుండే విద్యార్థులకు విశ్వం ఆవిర్భావం, జీవం పుట్టుక, మానవ పరిణామ క్రమం వంటి అంశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని, భావి పౌరులకు సైన్స్ దూరం చేయడం ప్రమాదకరమని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కాలేషా బాషా తెలిపారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జనవిజ్ఞాన వేదిక(జెవివి) ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటియఫ్) ఒంగోలు ప్రాంతీయ మండల శాఖల ఆధ్వర్యంలో అమరజీవి దాచూరి రామిరెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాలేషా బాషా 'నేనెవర్ని-నా పుట్టుక ఎక్కడ అనే అంశంపై దాచూరి రామిరెడ్డి స్మారకోపన్యాసం చేశారు. తొలుత ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత దాచూరి రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ కాలేషా బాషా మాట్లాడుతూ ఇటీవల కేంద్రప్రభుత్వ విద్యా నియంత్రణ సంస్థ అయిన యన్.సి.ఈ.ఆర్.టి పదో తరగతి పాఠ్యాంశాల నుండి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం విద్యార్థులను సైన్స్ కు దూరం చేయడమేనన్నారు. బాల్యం నుండే ప్రశ్నించే తత్వాన్ని, సజనాత్మక శక్తిని విద్యార్థులకు పెంపొందించాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ అమరులు దాచూరి రామిరెడ్డి విద్యార్థులలో శాస్త్రీయ దక్పథాన్ని, దేశ భక్తిని పెంపొందించి కొత్త తరాన్ని తయారు చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.రవి మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి కోరుకున్న శాస్త్రీయ సమాజ ఏర్పాటుకోసం పని చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి ఎన్.చిన్నస్వామి, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కె.సుబ్రహ్మణ్యం, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాశ్, యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.రాజసులోచన, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు వై.వెంకట్రావు, నల్లూరి వెంకటేశ్వరరావు, జెవివి కార్యదర్శులు బి.తిరుపతయ్య, ఎన్‌టి వెంకటేశ్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిగా నియమితులవ్వడం గర్వకారణం

ప్రజాశక్తి-గిద్దలూరు

బందెల అబ్రహం జిల్లా జడ్జిగా నియమితులవ్వడం గిద్దలూరుకే గర్వకారణం అని గిద్దలూరు బార్ కౌన్సిల్ అధ్యక్షులు షేక్ యాసిన్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక కోర్టు లోని బార్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో బార్ కౌన్సిల్ అధ్యక్షులు షేక్ యాసిన్‌భాషా మాట్లాడుతూ బందెల అబ్రహం గిద్దలూరు నియోజకవర్గంలోని కొమరోలు మండలం రెడ్డిచెర్లకి చెందినవాడై.. స్థానిక కోర్టులో న్యాయవాదిగా పనిచేసిన వ్యక్తి నేడు జిల్లా జడ్జిగా నియమితులవ్వడం గిద్దలూరుకే గర్వకారణం అని అన్నారు. అనంతరం జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. మేరీ సారా దానమ్మ, బార్ కౌన్సిల్ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.పి. రఘునాథరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి

'రాజధానిలో ఒక్కడు' టైటిల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గౌతమ్ ఆర్ట్స్ ప్రొడక్షన్‌లో కొత్తగా నిర్మిస్తున్న 'రాజధానిలో ఒక్కడు' చిత్రం టైటిల్‌ను ఒంగోలు, సుజాతనగర్ 1వ లైన్‌లోని వివేకానంద చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుభాష్ బాబు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని కొత్త, పాత నటులతో నిర్మిస్తున్నామని, షఉటింగ్ త్వరలో సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో ప్రారంభమవుతుందన్నారు. నిర్మాత వివి రెడ్డి మాట్లాడుతూ ఈ సినిమా కొత్త తరహాలో ఉంటుందని, ఒంగోలు, పరిసర ప్రాంతాలలో షఉటింగ్ జరుపుతామన్నారు. కొత్త నటీనటులకు కల్పిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఆర్‌ఆర్ రెసిడెన్సీ విజయ్, కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్ రెడ్డి, 43వ డివిజన్ వీరు యాదవ్, 45వ డివిజన్ ఏ.చెంచిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఆ అర్హత సునీతకు లేదు

టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు

ప్రజాశక్తి-చీరాల

ఎమ్మెల్సీ సునీతకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందే తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, నాడు టిడిపిలో లబ్ధి పొంది నేడు స్థాయి మరచి పార్టీ మారిన ఆమె ఇష్టం వచ్చినట్టుగా చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు అన్నారు.బుధవారం చీరాల నియోజకవర్గంలోని రామకష్ణాపురం నందు జరిగిన పాత్రికేయుల సమావేశంలో కాండ్రు శ్రీనివాసరావు మాట్లాడారు. చంద్రబాబునాయుడు దయతో పోతుల సునీతకు చీరాల టీడీపీ టికెట్ ఇచ్చారని, 2014 ఎన్నికల్లో ఓడిపోయినను ఎమ్మెల్సీ ఇచ్చి గౌరవిస్తే నేడు ఆయనను వెన్నుపోటు పొడిచిన నీకు విమర్శించే అర్హత లేదని శ్రీనివాసరావు ఘాటుగా విమర్శించారు. నేడు జగన్మోహనరెడ్డి ప్రభుత్వం బిసిలను వెన్నుపోటు పొడుస్తుంటే సునీత లాంటి నాయకులకు కనపడట్లేదా, ముందు మీ నాయకుల గడ్డి బొమ్మలను తగలబెట్టండి అని అన్నారు. బిసి వర్గాల అభివద్ధి టీడీపీతోనే సాధ్యమైనదని, సునీత లాంటి బిసి నాయకులను చట్టసభలకు పంపినది చంద్రబాబు నాయుడు అని అన్నారు. బిసిలను టిడిపి గౌరవిస్తుందని, దానికి చీరాల నియోజకవర్గమే ఒక నిదర్శనమని కాండ్రు శ్రీనివాసరావు అన్నారు. సమావేశంలో టీడీపీ పద్మశాలి సాధికారత రాష్ట్ర డైరెక్టర్ దామర్ల మనోహర్, చాట్రాసి బాల వెంకటేశ్వర్లు ,శివ శంకర్, రమేష్, జంజనం వెంకట్రావు పాల్గొన్నారు

నాణ్యమైన సేవలందించాలి

ప్రజాశక్తి-కొండపి

గ్రామాలలో ఉండే పశుపోషకులకు నాణ్యమైన సేవలు అందిచాల్సిన బాధ్యత పశుసంవర్ధకశాఖ అదికారులకు, సిబ్బందికి ఉందని ఒంగోలు డివిజన్ పశు సంవర్ధకశాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎ.రమేష్‌బాబు తెలిపారు. బుధవారం నాడు కొండపి పశువైద్యశాలను తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.రమేష్‌బాబు మాట్లాడుతూ పశుపోషకులకు అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'శ్రీశైలం'లో బూచేపల్లి నూతన గృహ ప్రవేశం

ప్రజాశక్తి-దరిశి

శ్రీశైలంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డిల పేరుతో నూతనంగా గృహాన్ని నిర్మించగా.. దరిశి మాజీ ఎమ్మెల్యే డాక్టరు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సతీ ఃణి నందిని బుధవారం గృహప్రవేశం చేశారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో పాటు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

గృహంలో పూజలు చేస్తున్న బూచేపల్లి

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే స్వామి

వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండలంలోని చిరికూరపాడు గ్రామంలో నలమోతు సుధాకరరావు, శ్యామలాదేవి కుమారుడు మధుకిరణ్ వివాహ వేడుకలు బుధవారం చిరికూరపాడులో జరిగాయి ఈ వివాహ వేడుకకు కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు హాజరై.. నూతన వధూవరులు మధు కిరణ్-ప్రవీణను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో జరుగుమల్లి మాజీ జడ్‌పిటీసి దామచర్ల పూర్ణ చంద్రరావు, కొండపి మాజీ ఏఎమ్‌సి చౌర్మెన్ గొర్రపాటి రామయ్యచౌదరి, చిరికూరపాడు గ్రామ వైస్ ప్రెసిడెంటు నలదల రామారావు, టిడిపి నాయకులు నరాల సోమయ్య ఉన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలంపాట

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని పాత శింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం వేలంపాట నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ పామర్తి మాధవరావు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి పి కష్ణవేణి ఆధ్వర్యంలో ఈ వేలం పాటలు నిర్వహించడం జరిగింది. ఈనెల 30 నుంచి వచ్చే నెల 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యన్నాబత్తిన వెంకటేశ్వరరావు (చిన్న), ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వేలంపాట జరుగుతున్న సమయంలో ఒక కోతి అక్కడకొచ్చి వేలంపాట అయిపోయేంత వరకు అక్కడే కూర్చొని తిలకించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-దరిశి

ఈ నెల చివరినాటికి నాడు-నేడు పనులు పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి కాకర్ల రఘురామయ్య అన్నారు. స్దానిక ఎంఇఒ కార్యాలయంలో నాడు-నేడు పనులు జరుగుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిపాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్లుతో పాటు చిన్నచిన్న మెయింటెన్స్ పనులు పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: కాంగ్రెస్

ప్రజాశక్తి-దరిశి

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కొంతమంది రైతుల పంటలు దెబ్బతిన్నాయని, అలాంటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్జి పుట్లూరి కొండారెడ్డి అన్నారు. బుధవారం ఆయన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.20 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. గిద్దలూరు జిల్లా పరిషత్ బాయిస్ హైస్కూలు నందు ఎస్కె సమీరా, కె వరలక్ష్మి అధ్యక్షతన ఎపి ప్రభుత్వ పాటశాల కళాశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రథమ మహాసభలు జరిగాయి. ఈ మహాసభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ హాజరై.. మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో శానిటేషన్ నిర్వహించేందుకు శానిటేషన్ కార్మికులను నియమించిందని, అతి తక్కువ వేతనాలతో వారిచేత పనిచేయిస్తుందని అన్నారు. మహాసభలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు ఎం పిచ్చయ్య, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి కల్పన, సిఐటియు జిల్లా నాయకులు టి ఆవులయ్య, ఆర్ మాలకొండయ్య, బి నరసింహులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమేష్

నా భూమికి హక్కులు కల్పించండి

తహాశీల్దార్ కార్యాలయం ఎదుట దళిత రైతు ఆందోళన

ప్రజాశక్తి-కురిచేడు

నా భూమిపై నాకు హక్కును కల్పించాలంటూ కురిచేడు యస్.సి. పల్లెకి చెందిన కంభంపాటి దేవసహాయం తహాశీల్దారు కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళనకు దిగాడు. తన పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన భూమిని తలా అరవై సెంట్ల భూమిని పంచుకొని సాగు చేసుకుంటున్నామని, మా భూమికి 2001 వరకు తన భూమి తనదని తెలుపుతూ ఆన్‌లైన్ ఉండేదని, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వలన ఆన్‌లైన్ తొలగించారని చెప్పారు. రెవెన్యూ అధికారులు స్పందించి తన భూమికి ఆన్‌లైన్ ఎక్కించాలని ఆయన కోరారు. దీనిపై కురిచేడు తహాశీల్దారు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్‌లో మొత్తం 13 ఎకరాల చిల్లర వివిధ వ్యక్తుల పేర్లమీద ఉన్నదని, బాధితుడి భూమి ఉన్న మాట వాస్తవమని చెప్పారు. కానీ రెవెన్యూ రికార్డులలో అది కనబడటం లేదని, సర్వేయర్‌ని పంపి భూమి మొత్తం కొలిచి దేవసహాయంకి చెందిన భూమిని గుర్తించి ఆ భూమికి హక్కులు కల్పిస్తామని తెలిపారు. దీంతో దేవసహాయం తన ఆందోళన విరమించారు.

తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతు

మా గ్రామానికి దారి చూపండి

- నర్రావారిపాలెం గ్రామస్తులు వేడుకోలు
- రైల్వే అధికారులతో మాట్లాడతానన్న ఆర్డీవో

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని సోమరాజు పల్లి గ్రామపంచాయతీలోని నర్రవారిపాలెం వెళ్లేందుకు రైల్వే అధికారులు దారిని నిలుపుదల చేసి రైల్వే ట్రాక్ నిర్మాణం చేపడుతున్నారు. ఆ గ్రామానికి చెందిన జనం కదిలి వచ్చి శింగరాయకొండ తహశీల్దార్‌కు గతంలో వినిపించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. అయితే రైల్వే అధికారులు మూడు రైల్వే లైన్ నిర్మాణం చేపట్టేందుకు రోడ్డును ఆపుదల చేసి ట్రాక్ నిర్మాణం చేపడుతున్నారు. ప్రస్తుతానికి ఆ ఊరికి వెళ్లడానికి దారిలేని పరిస్థితి అక్కడ నెలకొంది. ఈ నేపథ్యంలో బుధవారం ఒంగోలు ఆర్డీవో కే విశ్వేశ్వరరావు, శింగరాయకొండ తాసిల్దార్ సిహెచ్ ఉషా ఆధ్వర్యంలో ఆ గ్రామానికి వెళ్లే దారిని పరిశీలించారు. ఆ గ్రామానికి చెందిన జనం వచ్చి మా ఊరికి దారి చూపించాలంటూ అధికారులను వేడుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ దారిని నడుస్తున్నామని, తాగునీటి పైపులైన్లు కూడా ఇక్కడే నిర్మాణం చేపట్టి ఉన్నాయని, ఇలాంటి సమయంలో ట్రాకు నిర్మాణం చేపట్టడం వల్ల దారితో పాటు తాగునీటి కూడా ఇబ్బందులు ఉంటాయని గ్రామస్తులు ఆర్డీవో విశ్వేశ్వరరావు వేడుకున్నారు. దీంతో ఆర్డీవో విశ్వేశ్వరరావు రైల్వే అధికారులతో మాట్లాడారు. మరోసారి పరిశీలిస్తామని చెప్పారు. ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం కోసం చూస్తామని వివరించారు. అధికారులు చెప్పి పోవటం తప్ప న్యాయం జరిగేలా చూడటం లేదని అక్కడున్న గ్రామస్తులు కొందరు అధికారులను నిలదీశారు. తప్పకుండా న్యాయం చేస్తామని అధికారులు వివరించారు. గ్రామస్తుల వెంట శీలం సుబ్రహ్మణ్యం, నర్ర రాంబాబు, అయినా బత్తిన రాజేష్, పాశం శ్రీనివాసరావు, శీలం చంద్రశేఖర్ ఉన్నారు.

ఆర్డీవోని వేడుకుంటున్న గ్రామస్తులు

సమగ్ర సర్వే పూర్తి చేయాలి: ఎంపిడిఒ

ప్రజాశక్తి-దరిశి

గ్రామాలలో, నగరపంచాయతీలలో ప్రభుత్వ పథకాలకు ఆధార్ లింక్ సర్వే పూర్తి చేయాలని ఎంపిడిఒ కె కుసుమకుమారి అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో సమీకృత గ్రామీణాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పథకాలకు తప్పనిసరిగా ఆధార్ లింక్ చేయాలని కోరారు. జనాభాలో అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు ఎంతమందికి అందుతున్నాయని గ్రామాల వారీగా పంచాయితీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనరు వై.మహేష్, ఎంఇఒ కాకర్ల రఘురామయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ కుసుమకుమారి

మాట్లాడుతున్న ఎంపిపి వెంకటరెడ్డి

శాశ్వత కరువు నివారణే లక్ష్యం

ప్రజాశక్తి-మర్రిపూడి

మర్రిపూడి మండలాన్ని శాశ్వత కరువు నివారణ మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయనున్నట్లు ఎంపిపి వాకా వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పొదిలి చిన్నచెరువు నుండి గుండ్లసముద్రం, మర్రిపూడి చెరువులకు రూ.28.50 కోట్ల వ్యయంతో పైపులైను ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆమోదం తెలిపారన్నారు. మండలంలోని 10 గ్రామాలకు పైగా శాశ్వతంగా కరువు నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాగునీటి కొరత తీరడమే కాకుండా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ముందుగా మర్రిపూడి చెరువుకు సాగరు జలాలు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆమోదం తెలిపినందున ఆయన చిత్రపటానికి ఎంపిపి వాకా వెంకటరెడ్డి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు జగదీశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపిడిఒ షేక్ ఖాశింపీరా, అన్నిశాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆటోలు ఢీ..ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-దరిశి

మండలంలోని రాజంపల్లి సమీపాన ముసి దగ్గరలో ఉన్న పాలకేంద్రం వద్ద బుధవారం రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీ కొట్టటంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పొదిలి మండలం, కుంచేపల్లి గ్రామానికి చెందిన వరికుంట లక్ష్మణ, అభి సలీం, వెంకటేశ్వర్లు గాయపడ్డారు. వారిని 108లో పొదిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

జూపూడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉపేంద్ర

జూపూడికి కలిసిన ఉపేంద్ర

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గ పరిస్థితులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయ సలహాదారుడు మరియు వైఎస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్‌రావును బుదవారం నాడు తాడేపల్లిలోని మర్యాదపూర్వకంగా కలిసి వివరించినట్లు కొండపి సొసైటి అధ్యక్షులు వైఎస్ఆర్‌సిపి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కిసం ఉపేంద్రచౌదరి తెలిపారు. నియోజకవర్గంలోని వైసిపిలో ఉన్న పరిస్థితులను వివరించానన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త చింతల ఎక్స్‌పోర్టు అధినేత చింతల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

71 బేళ్లు తిరుగుముఖం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో బుదవారం నాడు ఇంటికి తిరుగుముఖం పట్టిన పొగాకు బేళ్లు 71 ఉన్నాయని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. వేలం కేంద్రానికి నేతివారిపాలెం, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 1218 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 1147 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 71 బేళ్లు వివిద కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. గరిష్ఠ ధర రూ.200, కనిష్ఠ ధర రూ.150, సరాసరి ధర రూ.198.19 పలికిందన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

నేడు పాలిసెట్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-చీరాల

చీరాల ,రేపల్లె, బాపట్ల పట్టణాల్లో ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ రంగాలలో ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గురువారం మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అధ్యయనం, పోరాటం నినాదంతో దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదుగుతున్నట్లు తెలిపారు.

విద్యార్థులను చైతన్య పరుస్తూ వారు చదువుల్లో రాణించ చాలని ఉద్దేశంతో విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నత ఆశయంతో వివిధ రంగాలలో ఇంజినీరింగ్ విద్య అభ్యసించాలని సిద్ధమవుతున్న విద్యార్థులకు అనుభవజ్ఞులైన చుక్కా రామయ్య ఐఐటీ అకాడమీ నుంచి సబ్జెక్టుల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత తయారు చేయబడిన మోడల్ పేపర్‌తో ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని బాపట్ల జిల్లా విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు పర్యవేక్షణలో మోడల్ పాలిసెట్ పేపర్ తయారు చేసి ఉత్తమ పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ సాధించే విధంగా ఎస్ఎఫ్ఐ కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాల కోసం 8121111513, 9490987646 సెల్ నంబర్లను సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్యే గొట్టిపాటి ఆశీర్వాదం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం పలు శుభకార్యాలకు హాజ రయ్యారు. తొలుత అద్దంకి పట్టణంలోని రామనగర్‌లో కొండ్రగుంట రఘురామయ్య నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నూతన వస్త్ర బహూకరణ వేడకల్లో పాల్గొని చిన్నారులు కుమార్ సాయి చౌదరి, లక్ష్మీ కార్తిక్ చౌదరిని ఆశీర్వదించారు. అనంతరం మండల పరిధిలోని గోవాడకు చెందిన వీరాంజనేయులు, వెంకటరమణ దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని వధువు దివ్య తేజను ఆశీర్వదించారు. అనంతరం సంతమాగులూరు మండలం కుందుర్రుకు చెందిన చింతలపూడి చిన్న మస్తానయ్య కుమార్తె వివాహం సందర్భంగా వధువు



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి

దేవకిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే గ్రామానికి చెందిన బొడేంపూడి శ్రీనివాసరావు, వరలక్ష్మి దంపతుల కుమారుడి వివాహం వరుడు వంశీకృష్ణను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పత్తేపురంలో ఏలూరి వీరాంజనేయులు, వెంకాయమ్మ మనవరాళ్ల ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారులు శ్రీనిక, కార్తీకను ఆశీర్వదించారు.

పేదల సంక్షేమానికి కృషి

వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య

ప్రజాశక్తి - పంగులూరు

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ,రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం బుధ వారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కృష్ణచైతన్య గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తేళ్ళ నాగమ్మ, జడ్‌పిటిసి రాయిని ప్రమీల, మండల ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకట సుబ్బారావు, కోటపాడు గ్రామ సర్పంచి నారాయణమ్మ, ఎంపిటిసి సామ్రాజ్యం, మాజీ సర్పంచి, వైసిపి నాయకులు ఎర్రం గోపాల్ రెడ్డి, సుబ్బారెడ్డి ,నల్లమల అజిల్, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

శంకుస్థాపనలో దాతలు

వసతి గది నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని రామన్నపేట పంచాయతీ రావూరి పేట శివారులో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కనక నాగవరపమ్మ వారి దేవస్థానం ప్రాంగణంలో నూతన వసతి గది నిర్మాణం కోసం బుధవారం శంకుస్థాపన చేశారు. వసతి గృహం నిర్మాణం కోసం వేటపాలెం గ్రామస్తుడు మద్దులూరి రమేష్ బాబు, ఆయన సతీమణి సీతా మహాలక్ష్మి, కుమారుడు వంశీకృష్ణ, కోడలు సుభాషిణి రూ.3 లక్షల విరాళం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అచ్చంచిట్టి భానుమూర్తి, ధర్మకర్త కంచి సాంబిరెడ్డి బండ్ల బాబు, ఆలయ సిబ్బంది శ్రీనివాసరావు, అర్చకులు పాల్గొన్నారు

మజ్జిగ పంపిణీ చేస్తున్న సర్పంచి కృష్ణమోహన్

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- కొల్లూరు

మండల పరిధిలోని తోకలవారిపాలెం,తురకపాలెం గ్రామాల్లో ఉపాధి చట్టం పనులను తోకలవారి పాలెం గ్రామ సర్పంచి టి.కృష్ణమోహన్ బుధవారం ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు తగ్గించి కూలీలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రెండు పూటల పనివిధానాన్ని అమలులోకి తెచ్చినట్లు తెలిపారు. దీంతో కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. రెండు పూటల పనివిధానాన్ని రద్దు చేయాలని కోరారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి- చీరాల

చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ఎస్‌టి ఎత్తివేయాలని ఏపి చేనే వత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కొండయ్య డిమాండ్ చేశారు. దేశాయిపేట నూలు మిల్లు సెంటర్‌లో చేనేత కార్మికులు నిర్వహిస్తున్న రిలేనిరాహార దీక్షలను బుధవారం కొండయ్య సందర్శించి మద్దతు తెలిపాడు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో నాటి జాతీయ కాంగ్రెస్ జెండాలో చేనేత రాట్నంను పెట్టుకుందని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిన చేనేతను రక్షించాలని ఆందోళనలు చేయాల్సి రావటం సిగ్గుచేటని అన్నారు. చేనేతల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. చేనేతలను కేవలం ఓటు బ్యాంకుగా వినియోగించు కుంటున్నారని తెలిపారు. చేనేతలకు ముడి సరుకులు సబ్సిడీ అందించాలన్నారు. చేనేతలకు బ్యాంకుల ప్రభుత్వ సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలన్నారు.

ఉప ఎన్నికకు ఈవిఎంలు సిద్ధం

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు జడ్‌పిటిసి కొల్లా గంగా భవాని మృతి ఇటీవల మృతిచెందాడు. దీంతో ఉప ఎన్నిక జరిపేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్‌డిఒ రవీందర్ ఇటీవల పర్చూరు వచ్చి ఇవిఎంలు భద్రపరిచేందుకు సానుకూలమైన భవనాలు పరిశీలించారు. అందుకు స్థానిక జూనియర్ కళాశాలను ఎంపిక చేశారు. ఎంపిడిఒ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో గుంటూరు నుంచి ఈవిఎంలు తీసుకు వచ్చి జూనియర్ కళాశాలలోని భద్రపరిచారు. రెవెన్యూ, పోలీసు, మండల పరిషత్ కార్యాలయాల ఉద్యోగుల సమక్షంలో ఈవిఎంలు భద్రపరిచిన గదికి సీల్ వేశారు.

7 నుంచి క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామంలో పాలడగు వెంకట్రావు మెమో రియల్ ఆధ్వర్యంలో ఈనెల 7 నుంచి జిల్లా స్థాయిలో కార్క్ బాల్ ఇన్విటేషన్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాలడగు రాజీవ్, మౌనిక దంపతులు తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.60 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.40 అంద జేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరా లకు 8978300836, 96766 28254 సెల్ నంబర్లను సంప్ర దించాలన్నారు.

కళ్లద్దాలు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చుండూరు మండలం అలపాడు గ్రామంలో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 60 మందికి బుధవారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధినేత కైతేపల్లి సాల్మన్‌రాజ్ మాట్లాడుతూ గత నెలలో ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో గ్రేస్ ఫౌండేషన్ సహకారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలో 60 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని నిర్ధారించినట్లు తెలిపారు. వారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి అద్దాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యాన్సం సురేష్, యల్లమాటి దాసు,క్రాప నాని తదితరులు పాల్గొన్నారు.

కళ్ల అద్దాలు అందజేస్తున్న సాల్మన్ రాజ్

'నాడు- నేడు' పనులు పరిశీలన

ప్రజాశక్తి-చెరుకుపల్లి

నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు మెరుగుపడినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. మండల పరిధిలోని గుల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నాడు- నేడు ఫేజ్ -2 ద్వారా రూ.42 లక్షల నిధులతో నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు సలహాలు చేశారు. పనులు త్వరిత గతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నవీన్ కుమార్, ఎఇ రాజేష్, దివాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న డిఇఒ రామారావు

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

గంట పాటు నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండలంలోని బద్వీడుచెర్లోపల్లి గ్రామంలో నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. నీటిఎద్దడి తీవ్రతరంగా కావడంతో గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్తులు బుధవారం రోడ్డుపై బిందెలు, డ్రమ్ములతో బైటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా గ్రామంలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటిని నిలిపివేశారన్నారు. దీంతో గ్రామంలో నీటి సమస్య తీవ్రమైందన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులు నిధులకు తెలియజేసిన స్పందించకపోవడంతో రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దారవీడు పోలీసులు, పంచాయితీ కార్యదర్శి సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే పైపుల ద్వారా నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో నీటి సస్యను పరిష్కరించాలని వారు కోరారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలు పూర్తవ్వాలి

కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యంగా విలేజ్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణాలపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. బుధవారం ఆయన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ప్రకాశం భవనంలోని సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా ఆయా నిర్మాణాల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాల ఫిజికల్ పనులను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఫినిషింగ్ పనులను వచ్చే నెలాఖరుకి పూర్తి చేసి ఆరోగ్య శాఖ అధికారులకు భవనాలను అప్పగించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాల పనులు కూడా త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షించాలన్నారు. ఫిజికల్ పనులకు సంబంధించిన అంచనాలను వారం రోజులలో రూపొందించాలని, ఈ పనులను జూన్ 10 నాటికి పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. స్థానికంగా ఎదురయ్యే సమస్యలను ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పరిష్కరించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అప్పటికీ పరిష్కారం కాకుంటే తన దష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. జగనన్న కాలనీలకు స్వాగత ద్వార (ఆర్చ్) పనులను కూడా త్వరగా పూర్తి చేసేలా దష్టి పెట్టాలన్నారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ కొండయ్య, ఈఈలు, డిఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధికి స్థల పరిశీలన

ప్రజాశక్తి -శింగరాయకొండ

స్థల పరిశీలన చేస్తున్న జేసీ

మండలంలో పాకల పల్లెపాలెం వద్ద టూరిజం అభివృద్ధికి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం స్థలాల పరిశీలన చేశారు. పాకల పల్లెపాలెం వద్ద సముద్ర తీరం వెంబడి టూరిజం శాఖ ఐదు ఎకరాలు స్థలం కావాలని ప్రభుత్వాన్ని కోరడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు పల్లెపాలెం వద్ద ఉన్న సర్వే నెంబర్ 804, 832లో ఐదు ఎకరాల స్థలాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం సముద్రతీరం వెంబడి సందర్శికులు ఎక్కువగా వస్తున్న ఈ ప్రాంతంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివద్ధి చేసేందుకు ఈ స్థలాన్ని కేటాయిస్తున్నామన్నారు. వీరి వెంట ఒంగోలు ఆర్డీవో కే విశ్వేశ్వర రావు, శింగరాయకొండ తాసిల్దార్ సిహెచ్ ఉష తదితరులు ఉన్నారు.

లారీ ఎక్కిన విమానం!

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆకాశంలో తిరగాల్సిన విమానం లారీ ఎక్కి వెళ్తున్న దశ్యం బుధవారం శింగరాయకొండలో కనిపించింది. చెన్నై వైపు నుంచి విజయవాడ వైపుకి లారీలో వెళ్తున్న ఈ విమానాన్ని చూసి అందరూ ఆసక్తిగా తిలకించారు. కింగ్ ఫిషర్‌కు చెందిన విమానం లారీలో ఎక్కి వెళుతోంది. అయితే పాతది కావడంతో ఇటీవల కాలంలో హైదరాబాదులో విమానం రెస్టారెంట్లను ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఆ నేపథ్యంలో గతంలో కూడా విమానాన్ని తీసుకువెళ్లారు. అదే రీతిలో కింగ్ ఫిషర్ కంపెనీకి చెందిన విమానాన్ని కొనుగోలు చేసి తీసుకు వెళుతున్నట్టు నిర్వాహకులు తెలిపారు. విమానం లారీలో ఎక్కి వెళ్ళటంతో.. జాతీయ రహదారి మీద ప్రయాణికులతో పాటు తోటి వాహనదారులు కూడా ఆసక్తిగా తిలకించారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించకపోతే

అధికారులు నేరం చేసినట్లే..: జేసీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెవిన్యూ అర్జీలను గడువులోగా పరిష్కరించకపోతే రెవిన్యూ అధికారులు నేరం చేసినట్లేనని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. రెవిన్యూ అంశాలపై డివిజన్, మండలస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.రెవిన్యూ అంశాలపై ప్రజల నుంచి అధిక సంఖ్యలో అర్జీలు వస్తున్నాయని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. వాటిని ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవిన్యూ సమస్యలపై ప్రతిరోజు మండలస్థాయి అధికారులతో విధిగా ఆర్.డి.ఓ.లు సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం రెవిన్యూ అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న 217 అర్జీలు తక్షణమే పరిష్కరించాలన్నారు. రీసర్వేలో వచ్చిన ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారమార్గం చూపాలన్నారు. రెవిన్యూ దస్త్రాల స్వచ్ఛీకరణ ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలన్నారు. భూ సర్వే సమయంలో భూమి హక్కుదారులను పిలిపించి హద్దులు చూపాలన్నారు. హద్దురాళ్ళు వేసే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలన్నారు. గహనిర్మాణాల ప్రక్రియ వేగంగా జరిగేలా అధికారులు సహకరించాలన్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేసే ప్రక్రియలో మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని ఆయన అసహనం వ్యక్తంచేశారు.అకాల వర్షాలకు ధాన్యం దెబ్బతినకుండా టార్పాలిన్ పట్టలు రైతులకు అందించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీధర్ చెప్పారు. ఇప్పటివరకు బాపట్లలో 8,119 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు టార్పాలిన్ పట్టలు శరవేగంగా రైతులకు చేరవేయాలన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు విపత్కర సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరిగినా తక్షణమే కలెక్టరేటుకు సమాచారం చేరవేయాలన్నారు.సమావేశంలో డి.ఆర్.ఓ. కె. లక్ష్మీశివజ్యోతి, గహనిర్మాణ శాఖ పి.డి. ప్రసాద్, సి.పి.ఓ. జి. భరత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్

గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం బాపట్ల మండలం లోని మూల పాలెం జగనన్న కాలనీలో గహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూలపాలెం జగనన్న కాలనీలో మొత్తం 990 గహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మూలపాలెం జగనన్న కాలనీలో 140 గహాలు పునాదుల స్థాయిలోనే ఉన్నాయన్నారు. పునాదుల స్థాయిలో నిలిచిన గహాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. మూల పాలెం జగనన్న కాలనీ మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం మూలపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పంటకాలువ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఉపాధిహామీ పథకం క్రింద దిన సరి ఎంత కూలీ గిట్టుతుందని కలెక్టర్ కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉపాధిహామీ పథకం క్రింద పని చేస్తున్న కూలీలకు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రంలో కలెక్టర్ మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్ నాయక్, పంచాయతీ రాజ్ ఎస్.ఇ శ్రీనివాస్, బాపట్ల ఆర్.డి.ఓ రవీంద్ర, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ రాధాకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం సచివాలయం-2 పరిధిలోని ఇందిరా నగర్‌లో బుధవారం పర్యటించిన మంత్రికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ క్రమంలో పలువురు ఆయన దష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పథకాలు అందజేస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని దాదాపు 98 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంతన్నారు. ఇవే కాకుండా సభలు, సమావేశాలు, సదస్సులు, పాదయాత్ర, సంకల్పయాత్రలో ఇచ్చిన మరెన్నో హామీలను నెరవేర్చారన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏ ఒక్క పథకం కావాలన్నా జన్మ భూమి కమిటీల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉందన్నారు. ఇప్పుడు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజులకే పథకాలు మంజూరవుతున్నాయన్నారు. గతంలోని పాలనకు ఇప్పటి పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని, వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

సంక్షేమ పథకాలతో ప్రజల సంతృప్తి..

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయని ప్రతి ఇంటా సంబరంగా చెప్తున్నారని మంత్రి చెప్పారు. జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎలా అమలు అవుతున్నాయని ఇంటింటా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సంతప్తి వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో ఆ పార్టీ నాయకులు చెప్పిన వారికే సంక్షేమ ఫలాలు అందేవని, ఈ ప్రభుత్వంలో అర్హులందరికీ సిఫార్సులు లేకుండా పథకాలు అందుతున్నాయని మంత్రి సురేష్‌తో ఇందిరా నగర్ ప్రజలు తెలిపారు.

గడప గడపకూ ధైర్యంగా వెళుతున్నాం..

ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామీనీ సీఎం జగన్ అమలు చేశారని, అందుకే తాము ప్రతి గడపకూ ధైర్యంగా వెళ్తున్నామని మంత్రి సురేష్ అన్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు చెబితే గానీ సంక్షేమ పథకాలు అందేవి కాదని, ఇప్పుడు కులం, మతం, పార్టీలు ఇలాంటి వేమీ చూడకుండా అర్హత ఉంటే చాలు పథకాలు అందుతున్నాయని ప్రజలే చెప్తున్నారని గుర్తు చేశారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

ఇందిరా నగర్‌లో డ్రైనేజీ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మంత్రి సురేష్ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఆ సమస్యను పరిష్కరించకపోవడం పట్ల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమస్యను పరిష్కరించి ఇందిరా నగర్ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరావు, మాజీ ఏఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్ విజయకుమార్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, ఎంపిడివో ఎం రంగసుబ్బ రాయుడు, ఇంచార్జి తహశిల్దార్ కె దాసు, పిఆర్ ఏఈ మహంకాళయ్య, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్, వెలుగు ఏపీ లక్ష్మీరెడ్డి, హౌసింగ్ ఏఈ అంజిరెడ్డి, సిఐ కె మారుతీకృష్ణ, ఎస్సై జి కోటయ్య, సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.